నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్
ఆదివారం 15 సెప్టెంబర్ 2024
పేజీలు : 9

## వక్ఫ్ బాధితులకు పరిష్కారం చూపండి

▶▶ జేపీసీ సభ్యురాలు డీకే అరుణకు వినతిపత్రం ▶▶ అందజేసిన బోడుప్పల్ కార్పొరేషన్ మేయర్ అజయ్ యాదవ్



మేడిపల్లి మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 14)ః బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో వక్ఫ్ బాధితుల సమస్యకు పరిష్కారం చూపేందుకు జేపీసీ తరుపున చొరవ తీసుకోవాలని బోడుప్పల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ యాదవ్ జేపీసీ సభ్యురాలు డీకే అరుణను కోరారు. శనివారం నాడు వక్ఫ్ బాధితుల సమస్యపై అద్యయనం చేసేందుకు గాను బోడుప్పల్ కార్పొ రేషన్ మిగతా 2లో

### ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మున్సిపాలిటీలను

# ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా



### ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

తుర్కయంజాలు, మేజర్ న్యూస్,(సెప్టెంబర్ 14) : మున్సిపాలిటీలను ఆదర్శ వంతంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఇబ్రహీం పట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. శనివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని పల్ వార్డులలో సుమారు 12 కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులను రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి, టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాం రెడ్డి లతో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు .ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారంటీలను విజయవంతంగా అమలు చేస్తుందని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు వెంటనే స్పందించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం స్వచ్ భారత్ మిషన్ లో భాగంగా ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛత హి సేవ కార్యక్రమం పోస్టర్ ను మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల విద్యార్థులతో కలిసి ఆవిష్కరించారు. మిగతా 2లో

## వినాయక నిమజ్జనం పకడ్బందీగా నిర్వహించాలి

▶▶ వికారాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ మంజుల రమేష్



వికారాబాద్, మేజర్న్యూస్ (సెప్టెంబర్ 14)ః ఈ నెల 17న వినాయక నిమజ్జనం కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి వికారాబాద్ పట్టణ ప్రజలందరూ సహకరించాలని వికారాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ మంజుల రమేష్పేర్కొన్నారు. శనివారం ఎబ్బనూరు చెరువు దగ్గర నిమజ్జనం ఏర్పాట్లను కమీషనర్జాకిర్ అహ్మద్తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ నిమజ్జనం ఏర్పాట్లు పగడ్బందీగా నిర్వహించాలన్నారు. ఎక్కడ ఎలాంటి ఆటంకం కలగకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. రోడ్ల మరమ్మత్తు పనులు, విద్యుత్ వైర్లు కిందకి ఉండడం, షార్ట్ సర్క్యూట్ లాంటి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని కోరారు. అలాగే ఎబ్బనూరు చెరువు దగ్గర గణనాధుల నిమజ్జనం కోసం మున్సిపల్ నిధులతో 2 క్రేన్లు, భారీ కెట్స్, లైటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నిమజ్జనం సమయంలో చెరువు దగ్గర ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షులు కోకట్ మాధవరెడ్డి, ఉత్సవ కమిటీ కన్వీనర్ కృష్ణ పంతులు, ఉత్సవ కమిటీ నాయకులు కే.పి రాజు, వివేకానంద్ రెడ్డి, కమిషనర్ జాకీర్ అహ్మద్, డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి, సీఐ నాగరాజు, ఎలక్ట్రికల్ ఏఈ పూర్ణచందర్రావు, ఆర్ అండ్ బి వర్కింగ్ స్పెక్టర్ నర్సింలు, విశ్వహిందూ పరిషత్ సభ్యులు సాగర్, ప్రభు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

### యాచారంలో ప్రాథమిక ఆరోగ్య ఆసుపత్రిని

# అకస్మాత్తుగా తనిఖీ



▶▶ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక ▶▶ వైద్యులు 24 గంటలు ప్రజలకు ▶▶ అందుబాటులో ఉండాలి

▶▶ వైద్యులు రోగులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

▶▶ 40 లక్షల నిధులతో ఆసుపత్రి నిర్మాణ పనులు చేపట్టాలి

యాచారం మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 14) : యాచారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక శనివారం సాయంత్రం అకస్మికంగ తనిఖీచేసి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మిగతా 2లో

## ఘనంగా చల్లా నరసింహారెడ్డి జన్మదిన వేడుకలు



కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు టియుఎఫ్ఐడిసి చైర్మన్ చెల్లా నరసింహారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

వివరాలు లోపలి పేజీల్లో



సూర్య

ఆదివారం 15 సెప్టెంబర్ 2024

# విప్లవ నేత సీతారాం ఏచూరికి ఘనంగా నివాళులు

▶▶ మీ ఆశయాలను కొనసాగిస్తాం ▶▶ రాజకీయ వేత్త, పార్టీ సిద్ధాంతకర్త, రాజకీయ సంపాదకుడు, ▶▶ సిపిఎం కేంద్ర కమిటీ కార్యదర్శిగా మూడుసార్లు ఎంపిక ▶▶ బెంగాల్ నుండి రాజ్యసభ సభ్యుడుగా రెండుసార్లు ఎంపిక ▶▶ ఆయన మరణం పేద ప్రజలకు తీరనిలోటు



యాచారం మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 14): విప్లవ నేత, ప్రపంచ మేధావి, పోరాట యోధుడు , మార్క్సిస్టు సిద్ధాంతకర్త సీతారాం ఏచూరి తాను నమ్మిన సిద్ధాంతం కోసం విద్యార్థి దశ నుండి తుది శ్వాస వరకు సిపిఎం పార్టీకి కట్టబడి ఉన్నారు. సమసమాజ నిర్మాణం కోసం విప్లవ వద్దమాలు చేపట్టే నిబద్ధత కలిగిన గొప్ప నాయకునికి యాచారం మండలంలో ప్రతి గ్రామములో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నివాళులు అర్పించారు.

చింతుల్ల సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి నరహరి, మస్కె మహేందర్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వారు మాట్లాడుతూ... 1952 సం.లో మద్రాసులో జన్మించాడు. ఉన్నతమైన చదువుల కోసం ఢిల్లీలో జే ఎన్ యు చదువుతూ విద్యార్థుల ఉద్యమాలకు ఆకర్షితులై 1974 లో ఎస్ఎఫ్ఐ లో ఆల్ ఇండియా కార్యదర్శిగా ఎంపికయ్యా రు. విద్యార్థి సమస్యలకు సమరశీల పోరాటాల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కె వినోద్ కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు చరణ్, అంబేద్కర్ యువజన కార్యదర్శి రవి, నాయకులు ఎం జె సంజీవ, ఎమ్మెస్ సంజీవ, రవికుమార్ ,నరసింహ, డివైఎఫ్ఐ గ్రామ అధ్యక్షులు రూపేందర్ ,జంగయ్య, రాధాకృష్ణ, కిరణ్, ఆంజనేయులు ,నరసింహ, రోహిత్, ధర్మతేజ్ ,అఖిల్, హర్షిత, మాధవి,మనోహర, అఖిల,చిన్నారి ,చిట్టి తదితరులు పాల్గొన్నారు.

యాచారం మండల కేంద్రంలో అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో మహానేత విప్లవకారుడు సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆయన మరణం మహిళలందరికీ తీరనిలోటని గుర్తు చేశారు. రాజ్యసభలో మహిళ హక్కుల కోసం కృషి చేసిన విప్లవ నేతని, ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత రాష్ట్ర కమిటీ సభ్యురాలు పుష్పావతి, పెరుమండ్ల ఉమ తదితరులు పాల్గొన్నారు.

..... నంది వనపర్తి, కురుమిద్ద గ్రామంలో విప్లవ యోధుడు మార్క్సిస్టు సిద్ధాంతకర్త సీతారాం ఏచూరి కి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పెరుమళ్ళ అంజయ్య ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఆయన ఆశయాల కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం జంగయ్య, ఎం సురేష్, ఏ అంజయ్య, చెన్నయ్య, పి కృష్ణ ,టి అంజయ్య, కె జగన్, జి శివ, మహేందర్ ,ఎస్ రమేష్ ,నరసింహ ,ఎం యాదగిరి, జి దర్శన్ ,వెంకటేష్, ఆంజనేయులు, శ్రీనివాసరెడ్డి ,ఎస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. మంతన్ గౌరెల్లి లో సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి కమ్యూనిస్టు యోధుడు, మార్క్సిస్టు సిద్ధాంతకర్త, సిపిఎం మండల కమిటీ సభ్యుడు తావు నాయక్, చందు నాయక్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఏ చూరి ఉన్నతమైన కుటుంబంలో పుట్టి పేద బడుగు బలహీన వర్గాల కు తన జీవితాన్ని త్యాగం చేసిన విప్లవ నేత కు









విప్లవాది వందనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యా ట రాజేందర్, కందుల శ్రీరాములు, వంకేశ్వరం యాదయ్య, పంతు గణేష్, రాము, బుచ్చయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తుర్కయంజాల్‌లో పరివార్ హౌస్ హెూటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి





తుర్కయంజాలు, మేజర్ న్యూస్,(సెప్టెంబర్ 14) : తుర్కయంజాల్ మున్సిపాలిటీ సాగర్ హైవేపై నూతనంగా ఏర్పాటు చేసిన పరివార్ హౌస్ హెూటల్ ను శనివారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ హెూటల్ నిర్వహకులు వినియోగధారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి, టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య,మున్సిపల్ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాం రెడ్డి, వైస్ చైర్మన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్, నిర్వాహకులు ఎ.నరేంద్ర రెడ్డి, పి. వేణుగోపాల్, ఎ.శివకుమార్, వై.అనిల్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## గణపతి పూజలో పాల్గొన్న బొక్క నర్సింహారెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 14):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీ రామ కాలనీలోని పలు మండపాలలో ప్రతిష్టించిన వినాయక విగ్రహాలను శనివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి. మండపాల వద్దకు చేరుకున్న బొక్క నరసింహారెడ్డికి గణేష్ మండపాల కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. పూజా కార్యక్రమాల అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోక్క నరసింహారెడ్డి మాట్లాడుతూ. జల్ పల్లి మున్సిపాలిటీ, శ్రీరామ కాలనీలో కుల మతాలకతీతంగా,సోదర భావంతో వినాయక ఉత్సవాలు జరుపుకోవడం భిన్నత్వంలో,ఏకత్వానికి నిదర్శనం అన్నారు. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని కోరుకున్నారు. అనంతరం మండపాల కమిటీ సభ్యులు ఆయనను సన్మానించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శాంత్ కుమార్, బోడ హరికృష్ణ, సుమిత్, సంతోష్, బిజెపి,బిజెవైఎం నాయకులు పాల్గొన్నారు.

యాచారంలో ప్రాథమిక ఆరోగ్య ఆసుపత్రిని

## అకస్మాత్తుగా తనిఖీ

**మొదటిపేజీ తరువాయి...**

మండల ఆస్పత్రుల సమన్వయకర్త డా రాజు యాదవ్, డా రాజలక్ష్మి, సూపర్ ఇండెంట్ డా నవీన్ ,డా ప్రియాంక,డా శివ కుమార్,ఆయుర్వేదిక్ డాక్టర్లులతో కలిసి ఆరోగ్య కేంద్రాన్నిలో పర్యటించి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి 30 పడకలకు ఉన్నందున మెరుగైన వసతుల కోసం నిధులు మంజూరు చేస్తామని ఉన్న వాటిని సరైన రీతిలో మరమత్తులు చేయించుకొని వినియోగంలోకి తీసుకురావాలని సూచన చేశారు. రాత్రివేళలా ఇద్దరు డాక్టర్లు ఆస్పత్రుల్లో ప్రాథమిక వైద్య సేవలు అందించేందుకు అందుబతులో ఉండాలని త్వరలో అదనంగా డాక్టర్లు విధుల్లో చేరాలని ఆదేశించారు. గర్భిణీ స్త్రీలకు గైనకాలజిస్ట్ ఆసుపత్రికి తప్పనిసరిగా ఉండాలని వారి విధులు నిరంతరం కొనసాగాలని గతంలో ఆస్పత్రి చేసిన సేవలను తదితర అంశాలపై చర్చించారు. ఆసుపత్రిలో స్కానింగ్ అల్ట్రాసౌండ్ తదితర పరికరాలను పరిశీలించి వాటిని మెరుగైన సేవలు అందించేందుకు చూడాలని ఆసుపత్రి అభివృద్ధి కోసం ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించి మెరుగైన సేవలు అందించేలా కృషి చేయాలని డాక్టర్లకు సూచన చేశారు. సుమారు గంట సమయం ఆసుపత్రిలో పరిశీలించి అవసరమైన మరమత్తులు తదితర అంశాలను చర్చించారు. విధి నిర్వహణలో డాక్టర్లు నిర్లక్ష్యం చేయరాదని అవసరమైన సేవలు అందించాలని సమయపాలన పాటించాలని రాత్రి వేళలో అందుబాటులో ఉండాలని తప్పనిసరి అని ఆదేశించారు. బడ్జెట్లో నిధులు లేక కోట్లల్లో కొత్త భవన నిర్మించలేకపోతున్నామని భవిష్యత్తులో నిర్మాణం జరుగుతుందని ప్రస్తుతానికి సుమారు 40 లక్షల నిధులతో ఆసుపత్రి మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకోవాలని అన్నారు.

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మున్సిపాలిటీలను

## ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా



**మొదటిపేజీ తరువాయి...** ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షురాలు, కౌన్సిలర్ కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, ఫ్లోర్ లీడర్ కోశికె ఐలయ్య, మున్సిపల్ కమీషనర్ కె. అమరేందర్ రెడ్డి, కౌన్సిలర్లు మర్రి మాధవి మహేందర్ రెడ్డి, బొక్క శ్రీలత గౌతమ్ రెడ్డి, బొక్క రవీందర్ రెడ్డి, మేతరీ అనురాధ దర్శన్, నారని కవిత శేఖర్ గౌడ్, కుంట ఉదయశ్రీ గోపాల్ రెడ్డి, నాయకులు బొక్క వంశీధర్ రెడ్డి, ఎల్మటి వెంకట్ రెడ్డి, రాగన్న గూడ మాజీ సర్పంచ్ పూజారి శంకరయ్య, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వక్ఫ్ బాధితులకు పరిష్కారం చూపండి

**మొదటిపేజీ తరువాయి...** అర్ఎన్ఎస్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో బోడుప్పల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ పాల్గొని వక్ఫ్ భూ సమస్యకు గల కారణాలతో కూడిన వినతిపత్రం అందించారు. గత పాలకులు చేసిన పాపాలే ఇప్పుడు పది వేల కుటుంబాలకు శాపంగా మారిందని తెలిపారు. వక్ఫ్ భూమి నుండి ఈ భూములను విముక్తి చేసేందుకు రాజకీయ పార్టీలకు అతీతంగా సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మారెడ్డి, కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, భూక్య సుమన్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త కిషోర్ గౌడ్, జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు

# పోషకాహారం తీసుకోవాలి

● అంగన్వాడీ టీచర్ జుబేదా బేగం



చౌడాపూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 14)ః పౌష్టికాహారం తీసుకోవడం వల్ల అనారోగ్యం దరిచేరదని గర్భిణీలకు,బాలింతలకు,కిశోర బాలికలు నిర్దిష్ట ఆహార నియమాలు పాటించాలని పౌష్టికాహార మహోత్సవాలలో భాగంగా వీరాపూర్ గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో టీచర్ జుబేదా బేగం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ జుబేదా బేగం మాట్లాడుతూ బాలింతలు బిడ్డకు నాలుగు నెలల నుండి ఆరు నెలల వయసు వచ్చేవరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, తల్లిపాలను రెండేళ్ల వరకు ఇవ్వవచ్చని తెలిపారు. పౌష్టికాహారం తీసుకోవడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సహాయకురాలు కొమరమ్మ,ఆశా వర్కర్ పుష్పమ్మ, పద్మ, జంగమ్మ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## వినాయకుడి పూజలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్



వినాయకుడి పూజలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్ పర్సన్

కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 14): కొడంగల్ పట్టణంలోని వడ్డర్ గల్లీలో యాదవ్ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుడికి మున్సిపల్ చైర్మన్ ఆర్.జగదీశ్వర్‌రెడ్డి, వైస్ చైర్ పర్సన్ ఉషారాణి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయకుడి దివ్య ఆశీస్సులు అందరిపై ఉండాలని, విఘ్నాలను తొలగించి విజయాలను అందించాలని ఆకాంక్షించారు. అనంతరం వినాయక మండపం దగ్గర ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గణేష్ మండపం వద్ద ఘనంగా అన్న ప్రసాద కార్యక్రమం



అన్న ప్రసాద్ కార్యక్రమం దృశ్యం.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 14) : దత్తాత్రేయనగర్, బ్యుటినెక్ట్ కాలనీలో గణేష్ నవరాత్రుల ఉత్సవాలలో శనివారం జరిగిన అన్న ప్రసాద కార్యక్రమంలో భాగంగా మణికంఠ రియల్ ఎస్టేట్ ఆధ్వర్యంలో గడ్డం వేణు నేత నిర్వహించిన అన్న ప్రసాద కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా సిఐ సైదులు, 3వ వార్డు కౌన్సిలర్ బొక్క సంగీత ప్రభాకర్ రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద కార్యక్రమంలో భక్తులకు అన్న ప్రసాదం చేశారు. ఈ కార్యక్రమంలో మండపం అధ్యక్షుడు గడ్డం వేణు నేత, బాల్ రెడ్డి, సైదులు, సెర్విసాయి, మహేష్, సాయి కుమార్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గణనాధుడికి ప్రత్యేక పూజలు చేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



మర్పలి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 14)ః మర్పల్లి మండల కేంద్రం వినాయక మండపంలో గణనాధునికి తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రాసద్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకోవానలి సూచించారు. భక్తి శ్రద్దలతో వినాయ నిమజ్జనం జరపాలని కోరారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయనతో పాటు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సుకి బైక్ అడ్డంగా నిలిపిన వ్యక్తిపై కేసు నమోదు



బషీరాబాద్ మేజర్ న్యూస్ సెప్టెంబర్ 14): మంగళవారం నాడు సాయంత్రం 0700 గంటల సమయంలో తాండూరు నుండి జీవన్గి వచ్చే బస్సు నంబర్ TS 34 TA 5556 బషీరాబాద్ బస్టాండ్ వద్ద నిలబడి ఉండగా బస్సుకు ఎదురుగా బషీరాబాద్ గ్రామానికి చెందిన జాదవ్ నవీన్ తండ్రి యమ్య నాయక్, వయస్సు: 35, అనే వ్యక్తి బస్సుకు అడ్డుగా నిలబడి డ్రైవర్ మరియు కండక్టర్ తో గొడవ పడి వారి విధులకు ఆటంకం కలిగించి నాడు. ఆ విషయంలో ఈరోజు బస్ కండక్టర్ బోయపల్లి సాయిరాం తండ్రి వెంకటేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. అని ఎస్ఐ. గాఫర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## వినాయక శోభాయాత్రలో డీజేలకు అనుమతి లేదు

● కుల్కచర్ల ఎస్ఐ అన్వేష్ కుమార్ రెడ్డి



కుల్కచర్ల మేజర్ న్యూస్ (సెప్టెంబర్14)ః వినాయకుని శోభాయాత్రలో డీజే లకు అనుమతి లేదని వినాయక చవితి నుండి నిత్య పూజలు అందుకున్న ఏకదంతుని శోభాయాత్రను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్ఐ అన్వేష్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోఏర్పాటు చేసినమండపాల నిర్వహకులకు సూచించారు. ముఖ్యంగామండ పాల నిర్వాహకులు డీజేలకు అనుమతి లేదని ప్రభుత్వ నిబంధనలను అందరు పాటించాలని ఆయన తెలిపారు. పోలీస్ బందోబస్తు నడుమ నిమజ్జనం పరిపూర్ణం చేయాలని తెలిపారు.

# ఒక కుటుంబం ఓకే వార్డులో ఉండేలా సరిచూసుకోవాలి

● కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బోడి వెంకట్ రెడ్డి

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 14)ః
ఓటర్ లిస్టులో తప్పులను సరి చేసేందుకు అన్ని గ్రామాల్లోనూ గ్రామపంచాయతీ కార్యాలయంలో అధికారులు ఓటర్ లిస్టులాను ప్రజలకు అందుబాటులో ఉంచారని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బోడు వెంకట్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రానున్న పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని తమ కుటుంబ సభ్యులు అందరూ ఒకే వార్డులో ఉండే విధంగా తమ ఓటర్ లిస్ట్ ను సరిచేసుకునేందుకు ఇది ఒక మంచి అవకాశం అని పేర్కొన్నారు. కావున ప్రజలు గ్రామాల్లో ఉన్న పంచాయతీ కార్యాలయలలో ఉంచిన ఓటర్ లిస్టును పరిశీలించి తప్పులను సరి చేసుకోవాలని మండల ప్రజలకు సూచించారు. ఈనెల 21 వరకు ఓటర్ లిస్టులు గ్రామపంచాయతీ కార్యాలయాల్లో అందుబాటులో ఉండన్నట్లు తెలిపారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఓటర్ లిస్ట్ లో తప్పులు ఏమైనా ఉన్నా లేదా తమ సభ్యులకు చెందిన ఓటర్ల వేరే వార్డులో ఉన్నా సరి చేసుకునేందుకు సంబంధిత అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని దౌల్తాబాద్ మండల ప్రజలకు తెలిపారు.

## ఈటల రాజేందర్ సమక్షంలో బిజెపిలో చేరిన బజరంగ్ యూత్ యువకులు



కీసర,మేజర్ న్యూస్ (సెప్టెంబర్,14):నాగారం మున్సిపాలిటీలోని ఈస్ట్ గాంధీ నగర్‌కు సంబంధించిన బజరంగ్ యూత్ అసోసియేషన్ నుండి 20 మంది యువకులు మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. కార్యక్రమానికి ఘట్కేసర్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుద్ధి శ్రీనివాస్, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుమలరెడ్డి, నాగారం మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి మామిడి జంగారెడ్డి పాల్గొన్నారు.

## శ్రీ నేతాజీ విద్యాభవన్‌లో హిందీ భాష దినోత్సవం



హిందీ ఉపాధ్యాయురాలిని సన్మానించిన పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు

కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 14): హిందీ భాష దినోత్సవాన్ని శనివారం కొడంగల్ పట్టణంలోని శ్రీ నేతాజీ విద్యాభవన్ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వంశీ మాట్లాడుతూ జాతీయ భాష హిందీని అందరూ గౌరవించాలని, ప్రతీ ఒక్కరూ నేర్చుకోవాలన్నారు. అనంతరం హిందీ ఉపాధ్యాయురాలు అరుణను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతన పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



పెద్దెముల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 14)ః నూతనంగా ఎన్నికైన పిసిసి అద్యేక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను పెద్దేముల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి, శాలువ పూల మాలల తో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య వైస్ చైర్మన్ నారాయణ్ రెడ్డి, డైరెక్టర్లు ఉప్పరి మల్లేశం,రవి,యువ నాయకులు మహిపాల్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి బందప్ప తదితరులు పాల్గొన్నారు.

## టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



యాలాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 14)ః తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి,కే.కేశవరావులతో కలసి శుభకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాలాల సొసైటీ చేర్మెన్ సురేందర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శనివారం హైదరాబాదు లోని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుల బోకే,శాలువాతో ఘనంగా సన్మానించారు. యలాల్ మండల్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు భీమప్ప,అజయ్ ప్రసాద్, డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్,గురురాజ్ జోషి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ టియుఎఫ్ఐడిసి చైర్మన్ చల్లా నరసింహారెడ్డి జన్మదిన వేడుకలు

## వివిధ పార్టీ నాయకులు అభిమానులు ప్రజాప్రతినిధులు గజమాలతో సత్కారం




బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 1406): కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం లో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు టి యు ఎఫ్ ఐ డి సి చైర్మన్ చెల్లా నరసింహారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మహేశ్వరం నియోజ కవర్గం లోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీలో ఫ్లోర్ లీడర్ చల్లా కవిత బాల్రెడ్డి ఆధ్వర్యంలో మంద మల్లమ్మ ఫంక్షన్ హాల్ సమీపంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుటి యు ఎఫ్ ఐ డి సి చైర్మన్ చల్లా నరసింహారెడ్డి జన్మదిన వేడుకలు అంగారంగ వైభవంగా నిర్వహించారు.రంగరెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పుట్టినరోజు వేడుకలలొ పాల్గొన్న షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముదిరాజ్, కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్, జిల్లా సీనియర్ నాయకులు,వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ చల్ల బాల్ రెడ్డి, 10వ డివిజన్ కార్పొరేటర్ ముద్ద పవన్ కుమార్,హనుమాన్ టెంపుల్ మాజీ డైరెక్టర్ వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు కిసరి యాదిరెడ్డి,ఏడుదొడ్ల సురేందర్ రెడ్డి, కాంటెస్టెడ్ కార్పొరేటర్ శేఖర్ రెడ్డి, పరుశ రామ్, ప్రభాకర్ రెడ్డి సుభాష్ రెడ్డి విజయ్ వర్ధన్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టి నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.



కందుకూరు, మేజర్న్యూస్ ( సెప్టెంబర్ 14): అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్ చైర్మన్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ రథసారథి చల్లా నర్సింహ్మారెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానుల కోలాహలం నడుమ ఘనంగా నిర్వహించారు. శనివారం చల్లా జన్మదినం పురస్కరించుకుని కందుకూరు మండల మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాణ ప్రతాప్ రెడ్డిల ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లి శాలువాతో సత్కరించి,పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా భవంతుని ఆశీస్సులు, నిండునూరేళ్ళు వర్ధిల్లి, రాజకీయంగా ఉన్నత పదవులు పొందాలని కోరినట్లు వారు పేర్కొన్నారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మండల కో ఆర్డినేటర్ ఎండి అఫ్జల్బేగ్, డిల్లీ శ్రీధర్, కంబాల పల్లి విష్ణువర్ధన్రెడ్డి, సబావత్ లచ్చానాయక్,సురసాని జైపాల్రెడ్డి, అనేగౌని పాండు గౌడ్, ప్రశాంత్ కుమార్, ఈర్లపల్లి శ్రీకాంత్రెడ్డి,మదన్పాల్రెడ్డి, ఎండి.రహీమ్, తిమ్మగళ్ల మహేందర్, నాయకులు పాల్గొన్నారు.



కందుకూరు, మేజర్న్యూస్ ( సెప్టెంబర్ 14):: అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్ చైర్మన్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ రథసారథి చల్లా నర్సింహ్మారెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానుల కోలాహలం నడుమ ఘనంగా నిర్వహించారు. శనివారం జన్మదినాన్ని పురస్కరించుకుని కందుకూరు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు సయ్యద్ అజీజ్, నాయకులు బయలుదేరి శాలువాతో సత్కరించి,పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.చల్లాకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో కందుకూరు గ్రామ శాఖ అధ్యక్షుడు గాదె కుమార్, సీనియర్ నాయకులు బుక్క పాండురంగారడ్డి, సబావత్ గణేష్, పి.రవి, యాదగిరి తదితరులు ఉన్నారు.





యాచారం మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 14): కాంగ్రెస్ పార్టీ జిల్లా రథసారథి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిరంతరం ప్రజల కోసం పనిచేసే డిసిసి అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డికి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్, యాచారం మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మస్క నరసింహ, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, జ్యోతి శ్రీనివాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మహిళా సంఘం నాయకురాలు అమృత సాగర్, కేసరి సాగర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోసు పల్లి వీరేష్ కుమార్, మంకాల దాసు, భరత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో, శాలువతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శనివారం ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల సహకారంతో రంగారెడ్డి జిల్లా ప్రజలకు అభివృద్ధి పదములు నడిపించాలని ఆశీర్వదించారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉండి సేవ చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# బాలాపూర్ బడా ఏకదంతుని దర్శించుకున్న పోలీస్ ఉన్నతాధికారులు



బాలాపూర్ నుండి ట్యాంక్ బండ్ వరకు రూట్ మ్యాప్ పరిశీలించిన పోలీసు శాఖ

బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 14): బాలపూర్ గణనాథుడు భక్తుల మొరను ఆలకిస్తాడు భక్తితో చేసే పూజలన్నీ దీక్షిస్తాడన్ని రాష్ట్ర డిజిపి తో పాటు వివిధ పోలీస్ బృందాలు ఉన్నతాధికారులు మహా గణనాథుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరుగుతున్న గణేశ్ వేడుకల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ ఐపిఎస్ హైదరాబాద్ సీపీ సి.వి ఆనంద్, ఐపిఎస్, అనుదీప్, ఐఏఎస్ ఆమ్రపాలి ఐఏఎస్, అడిషనల్ కమిషనర్లు హైదరాబాద్ మరియు డీసీపీ లు స్నేహ మెహర సౌత్ జోన్, కాంతిలాల్ పాటిల్ సౌత్ ఈస్ట్ జోన్ సునీత రెడ్డి మహేశ్వరం జోన్ లతో కలిసి రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ బాలాపూర్ గణేశ్ దర్శనం చేసుకున్నారు. అనంతరం బాలాపూర్ నుండి చాంద్రాయణగుట్ట మీదుగా ట్యాంక్ బండ్ వైపు గణేష్ నిమజ్జనం కొరకు ఊరేగింపుగా వెళ్లే రోడ్డు మార్గాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....గణేష్ విగ్రహాల ఏర్పాటు మరియు నిమజ్జనం ప్రణాళిక ప్రకారం జరిగేలా, ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని పోలీసుశాఖ కృషి చేస్తోందని, కమిటీల నిర్వాహకులు మరియు భక్తులు కూడా సహకరించాలని తెలిపారు. బాలాపూర్ గణేశ్ నిమజ్జనం దారిలో రోడ్లను తగిన విధంగా బాగుచేస్తున్నట్లు, గణేష్ శోభాయాత్రలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా నిర్వహించడానికి పోలీసులతో పటిష్టమైన బందోబస్తు తోపాటు సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో జరుపుకొనే అతిపెద్ద ఉత్సవాల్లో ఒకటైన గణేష్ వేడుకలను భక్తులు శాంతియుతంగా, ఘనంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఇతర ఐపిఎస్ అధికారులు మరియు మేయర్ చిగిరింత పారిజాత నరసింహా రెడ్డి, కార్పొరేటర్లు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





గండిపేట్, మేజర్న్యూస్ (సెప్టెంబర్ 14) : హైదర్షాకోట్ గ్రామంలో పూజా కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు తలారి ప్రేమ్కుమార్, బీసీ సెల్ అధ్యక్షులు అంకం శ్రీనివాస్, గణేష్ భోగాల శ్రీనివాస్, లక్ష్మణ్, వేణు, విష్ణుకుమార్ యాదవ్, రాంప్రసాద్, జిల్లా ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు శ్రీనివాస్ ముదిరాజ్, శ్రీకాంత్రెడ్డి, మాల్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది

**• అన్నం పరబ్రహ్మ స్వరూపం**

**• అన్నదానం నిర్వహించిన అప్తగిరి సాయిలు**

యాలాల మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 14)ః మండలం పరిధిలోని జుంటుపల్లి గ్రామ చివరు ప్రాంతంలో దట్టమైన అడవి ప్రాంతంలో ఎ్తన కొండలు పక్కనే గలగలపారే సెలయేర్లు అటు పక్కన జుంటుపల్లి,ప్రాజెక్ట్ అహ్లాదకరమైన పచ్చని పకృతి పంట పొలాలు ప్రసిద్ధిగాంచిన స్వయంభుగా వెలసిన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ప్రతి శనివారం అన్నదానం నిర్వహిస్తారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారిని దర్శించుకు న్నారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్ఛారణలతో అభిషేకం నిర్వహించి మరేన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని మనసారా ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందజేసిన అనంతరం అలయ చైర్మన్ హన్మంత్ రావు అన్నదానం నిర్వహించిన అప్తగిరి సాయిలును ఘనంగా సన్మానించారు. ఆలయ



ప్రాంగణంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదన్నారు.

అన్నం పరబ్రహ్మ స్వరూపమన్నారు

.ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కిషన్ రావు, న్యాయవాది పార్థసారథి రావు జుంటుపల్లి మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, లక్ష్మినారాయణ, కోస్గి వెంకటేష్,ప్రవీణ్ కుమార్, శివకుమార్ అగ్గనూర్ వెంకట్ దేవాలయ ఫ్యామిలీ ఫౌండర్ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరి మృతి దేశానికి తీరని లోటు

**• సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బుస్స చంద్రయ్య, ఎం.వెంకటయ్య**



సీతారాం ఏచూరికి నివాళులు అర్పిస్తున్న సీపీఎం, ప్రజా సంఘాల నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 14): కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతి దేశానికి తీరని లోటు అని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బుస్స చంద్రయ్య, ఎం.వెంకటయ్య అన్నారు. శనివారం కొడంగల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిస్టు నిర్మాణానికి ఆయన దిక్సూచి అని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన మృతి పార్టీకి తీరని లోటు అని విచారం వ్యక్తం చేశారు. జేఎన్‌యుఎస్‌యులో 1970లో ఎస్ఎఫ్ఐలో కీలక పాత్ర పోషిస్తూనే చదువుల్లో రాణించి ఫస్ట్ వచ్చేవారన్నారు. సీతారాం ఓ మంచి ఆర్థికవేత్త అని తెలిపారు. యూనివర్సిటీ ఎన్నికల్లో అనర్గళంగా ప్రసంగాలు చేస్తూ అధ్యక్ష పదవీని చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు అనంతయ్య, రాములు, సాయిలు, ఆంజనేయులు, ప్రజా సంఘాల నాయకులు కొత్తూర్ చంద్రయ్య, యు.రమేశ్ బాబు, బలరాం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధమ పూజ్యుడు వినాయకుడు

**• బుద్ధానగర్ ఘనంగా గణేష్ ఉత్సవాలు**

**• అన్నదానం నిర్వహించిన కార్పొరేటర్ మద్ది యుగంధర్ రెడ్డి- ఇంద్రజ రెడ్డి దంపతులు**

మేడిపల్లి మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 14)ః పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 11వ డివిజన్ బుద్ధ నగర్ రోడ్ నెంబర్ 6లో శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ మద్ది యుగంధర్ రెడ్డి ఇంద్రజ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు,మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అమర్ సింగ్, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, కార్పొరేటర్లు, పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా మద్ది యుగంధర్ రెడ్డి



మాట్లాడుతూ అన్ని దానాల కెల్లా అన్నదానం గొప్పదని, గత కొన్ని సంవత్సరాలుగా ఇదే సంప్రదాయంగా అన్నదానం నిర్వహిస్తున్నానని, శ్రీ విఘ్నేశ్వర కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కాంగ్రెస్ నాయకులు, మహిళ నేతలు,డివిజన్ నాయకులు వివిధ కాలనీల అధ్యక్ష, కార్యదర్శులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుణ్ణి పూజిస్తే సకల విఘ్నాలు తొలుగుతాయి

## కార్పొరేటర్ బొడిగే స్వాతి కృష్ణగౌడ్



మేడిపల్లి మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 14)ః ముల్లోకాలకు అగ్ర పూజ్యుడు వినాయకుణ్ణి పూజిస్తే సకల విఘ్నాలు తొలుగుతాయనిపీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ కార్పొరేటర్ బొడిగె స్వాతి కృష్ణ గౌడ్ అన్నారు. ఈ మేరకు వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వివిధ కాలనీలోని గణపతి మండపాలను దర్శించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గణపతి కృపా కటాక్షలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆ దేవదేవున్ని కోరుకున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, డివిజన్ నాయకులు, బిఎస్ కేజీ యువసేన తదితరులు పాల్గొన్నారు.

# దారుణమైన స్థాయికి లింగ వివక్ష

**• డయాబెటిస్ కి రాజధానిగా భారత్ • ప్రముఖ పోషకాహార శాస్త్రవేత్త, విశ్రాంత డైరెక్టర్ గ్రేడ్ శాస్త్రవేత్త, జీవివి రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు డాక్టర్. మెహబాత్ ఎస్ బాంజి**





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 14)ః సమాజంలో లింగ వివక్ష దారుణమైన స్థాయికి చేరుకుంటుంది అని ప్రముఖ పోషకాహార శాస్త్రవేత్త, విశ్రాంత డైరెక్టర్ గ్రేడ్ శాస్త్రవేత్త, జీవివి రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు డాక్టర్. మెహబాత్ ఎస్ బాంజి అన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాఏ.ఎస్.రావు నగర్ లోని అణుపురం కమ్యూనిటీ హాలులో జనవిజ్ఞాన వేదిక 5వ రాష్ట్ర మహా సభలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ మహా సభలకు ముఖ్య అతిథులుగా ప్రముఖ రిటైర్డు శాస్త్రవేత్త డాక్టర్ మహతాబ్ సోహ్రాబ్ బాంజీ, ప్రొఫెసర్ హరగోపాల్, సీనియర్ జర్నలిస్ట్ కె.శ్రీనివాస్, పలువురు ప్రముఖులు, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు, మహిళలు, యువతీ యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్. మహతాబ్ బాంజి మాట్లాడుతూ..సమాజాన్ని చెడు దారి నుండి మంచి దారిలో నడిపించడానికి ఉపాధ్యాయుల పాత్ర కీలకం అన్నారు. మానవ సంబంధాలు విచిన్నమవుతున్నాయని, బంధాలు, బంధుత్వాలు నిలబడటం లేదని తెలిపారు.విశ్వవిద్యాలయాలు నేడు తమ భావ స్వేచ్ఛను ప్రకటించే అవకాశం కూడా ఇవ్వడం లేదన్నారు. మహిళలకు కావాల్సిన కనీస ఆరోగ్య అవసరాలు, పోషకాహార సరిగా అందటం లేదని, ప్రభుత్వం ఫోకస్ చేయాలి అన్నారు. భారతదేశం డయాబెటిస్ కి రాజధానిగా మారింది అని, దీనికి కారణం పోషకాహార లోపమే అన్నారు. సమాజంలో ఉపాధ్యాయులది కీలకమైన పాత్ర అని, విద్యార్థులకు సామాజిక స్పృహ కలించదానికి కృషి చేయాలి అన్నారు. ఒకప్పుడు విద్యా వ్యస్థలో నైతిక విలువలు తెలియ చెప్పే పాఠ్యపుస్తకాలు ఉండేవి.. కానీ ఇప్పుడు మళ్లీ వాటిని పునరుద్దరించాల్సిన అవసరం ఉంది అన్నారు. ప్రముఖ సామాజిక విశ్లేషకులు ప్రొఫెసర్ జి.హరగోపాల్ 'విద్యా విధానం-వక్రీకరణలు' అనే






అంశంపై మాట్లాడారు. నేటి విద్యారంగం మీద రాజ్యం, మార్కెట్, మతం తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయాని తెలిపారు. విశ్వవిద్యాలయాలను నిర్వీర్యం చేసి తమ అదుపులోకి తెచ్చుకోవడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది అని, కేంద్ర బడ్జెట్ లో యూనివర్సిటీలకు60 శాతం కేటాయింపులు తగ్గించచడమే దీనికి నిదర్శనం అన్నారు. యూనివర్సిటీల స్వేచ్ఛను ప్రభుత్వం హరిస్తుంది అన్నారు. మనం ప్రస్తుతం కౌంటర్ రెవల్యూషన్ లో ఉన్నాం అన్నారు. మానవ సంబంధాలు తీవ్ర సంక్షోభంలో ఉన్నాయి అన్నారు. త్యాగాల నుంచే జ్ఞానం వచ్చింది అన్నారు. పాతాలు, చరిత్రను మారుస్తున్నారు అన్నారు.కొత్త సమస్య వస్తే కొత్త కోర్సు వస్తుంది అన్నారు.విద్యారంగం హరించుకుపోతుంది అన్నారు. అంబానీ యూనివర్సిటీ పెట్టేందుకు రూ.వెయ్యి కోట్లు కేటాయించారు అన్నారు.సమాజం ప్రశ్న దగ్గర ఆగింది అన్నారు. విశ్వ విద్యాలయాలు, విద్య నిర్బంధంలో ఉంది అన్నారు. యూనివర్సిటీల్లో ఒకే భావజాలాన్ని సంబంధించిన వారికే రిక్రూట్ చేస్తున్నారు అన్నారు. సమాజంలో సామాజిక చైతన్యం పెరగాల్సిన అవసరం ఉంది అన్నారు. సీనియర్ జర్నలిస్ట్ కె.శ్రీనివాస్ 'ప్రగతికి తొలిమెట్టు ప్రశ్న' అనే అంశంపై మాట్లాడారు. జన విజ్ఞానం అంటే జనుల్లో ఉన్న విజ్ఞానమా, జనం కోసం విజ్ఞానమా అని అడిగారు. శాస్త్ర విజ్ఞానాన్ని, విశ్వాసాన్ని వేరు చేశారన్నారు. ప్రజా స్వామ్యానికి జన్మస్థానం భారతదేశం అని అన్నారు. రామజన్మభూమి మరో స్వాతంత్ర ఉద్యమం అనితెలిపారు. సమాజ పురోగతికి ప్రశ్నే కీలకం అన్నారు. హేతువాదులు ప్రశ్నిచడమే కాదు.. చాందస్స వాదులు వేస్తున్న ప్రశ్నలకు సమాధానాలు సిద్ధం చేసుకుని వారికి గట్టి పోటీ ఇవ్వాలి అన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా హేతువాదులు తమ పంథాను మార్చుకోవాలి అన్నారు.హేతువాదులు ఎదుటి వారిని ప్రశ్నిచడమే కాదు తమను తమను ప్రశ్నించుకోవాలి అన్నారు. ప్రశ్నించే వారి ప్రాతిపదికను ఎవరికి వారు నిర్మించుకుంటున్నారు అన్నారు.సోషల్ మీడియా వచ్చిన తర్వాత సమాచార వృద్ధి పెరిగింది అన్నారు. వార్తల వృద్ధి పెరిగినట్టే ఫేక్ న్యూస్ కూడా పెరిగింది అన్నారు. కొత్తగా మాట్లాడటం నేర్చుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జేవివిరాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. శ్రీనివాస్, కోశాధికారి వరప్రసాద్, సెక్రటేట్ సభ్యులు ఆనంద్ కుమార్, రాజా, రమాదేవి, పి.నాగరాజు ఎస్ కె. బురాన్, మల్లయ్య చారి, ఎండి అండాలి పాల్గొన్నారు.

# జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు



యాలాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 14)ః దేవనూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా తాండూరు జిల్లా ఆసుపత్రి ఐసిటిసి కౌన్సిలర్ పర్వతాలు మాట్లాడుతూ ఎయిడ్స్ అనేది అంటువ్యాధి కాదని లైంగిక అసాంఘిక కార్యక్రమాల ద్వారా వస్తుందని వారు దేవనూర్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. ఎయిడ్స్ వ్యాధికి మందు లేదని నివారణ మాత్రమే మార్గమే అని సూచించారుకలుషిత రక్తాన్ని వాడడం వల్ల తల్లి నుండి బిడ్డకు వస్తుందని స్పష్టం చేశారు. ఎయిడ్స్ వ్యాధి ఉన్న వ్యక్తి దగ్గర కలిసి భోజనం చేసిన కలిసి ఉండడంవల్ల హెచ్ఐవి రాదని తెలియజేశారు. ప్రతి విద్యార్థిని విద్యార్థులు అందరూ కూడా హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వై ఆర్ జి కేర్ జోనల్ సూపర్వైజర్ రాములు తాండూర్ జిల్లా ఆస్పత్రి ఎస్టీఐ కౌన్సిలర్ కుమార్ ఎస్ ఎస్కె ప్రాజెక్ట్ మేనేజర్ కృష్ణవేణి టెల్ డబ్బులు ఎస్ శేఖర్ నరేందర్ ఔట్రిచ్ వర్కర్స్ ప్రకాష్ అనంతప్ప పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# గౌరీ పుత్రుడు సేవలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 14): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 29వ డివిజన్ గణనాథులను దర్శించుకొన మాజీ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి స్థానిక శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి తో ప్రజాప్రతినిధులు కలిసి విగ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రజలకు రక్షణ ఇవ్వలేని స్థానిక ముఖ్యమంత్రి ప్రజాప్రతినిధులకు ఎలా రక్షణ కల్పిస్తారని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు. మహేశ్వరం నియోజకవర్గ బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కార్పొరేటర్ శోభా ఆనంద రెడ్డి డివిజన్లో ఏర్పాటు చేసిన గణనాథుడిని ఆ గౌరీ పుత్రుడు సేవలో మాజీ మంత్రి మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నదాన కార్యక్రమం కూడా కొనసాగి ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ఓ... గౌరీపుత్ర ఓ... గజముఖ నందన ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఒక తెలివిని ప్రసాదించమని ఆ గౌరీని వేడుకున్నారు. ఎందుకంటే రాష్ట్రం అల్లకల్లోలం అవుతుందని రాష్ట్రం ప్రకారం అవగాహన లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరిస్తున్నారు. అని ఒక ప్రజాప్రతినిధికే రక్షణ ఇవ్వలేని ముఖ్యమంత్రి పర్యటమే రక్షణ కల్పిస్తాడని ఇంద్రారెడ్డి విమర్శించారు. ముందుగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరికీ ఇచ్చిన హామీల కోసం కళ్ళు బైర్లు కమ్మి ఎదురుచూస్తున్నారని ఇచ్చిన అన్ని హామీలు ముందుగా నెరవేర్చాలని అన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి కళ్ళు తెరిపించాలని ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఆ వినాయకుడి ఆశీస్సులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పెద్దబావి శోభా ఆనంద రెడ్డి బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, పెద్దబావి ఆనందరెడ్డి, భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ యువనాయకులు కార్తీక్‌రెడ్డి ఘనంగా పూజలు



మణికొండ, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 14): వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మణికొండ మున్సిపల్‌లోని నెక్నాంపూర్, పుప్పాలగూడ తదితర మండపాలలో ఏర్పాటు చేసిన గణనాథుల వద్ద బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆహ్వానం మేరకు బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు కార్తీక్‌రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని వినాయకుడిన దర్శనం చేసుకున్నారు. అనంతరం నియోజకవర్గంలోని ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని కొరారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కుంభగళ్ల ధన్‌రాజ్, మహిళా అధ్యక్షురాలు రూపారెడ్డి, వసంత్‌రావు, నవీన్‌కుమార్, అందె లక్ష్మణ్‌రావు, సంగం శ్రీకాంత్, నరేందర్, ఉపేంద్రనాథ్‌రెడ్డి, కీర్తిలతాగౌడ్, విజయలక్ష్మీ, రాజేంద్రప్రసాద్, సందీప్‌యాదవ్, శ్రీనాథ్‌గౌడ్, కిరణ్ యాలల, షేక్ ఆరీఫ్, శ్రీనివాస్, హుస్సేన్, శివ ముదిరాజ్, జైబాలాజీ, ప్రవీన్, రుద్రపాటి ఉదయ్, తిరుపతి, గోపిసాగర్, కృపాకర్, మోనిష స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలి : లయన్ డాక్టర్ మహేంద్ర కుమార్ రెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 14): ఉపాధ్యాయులు విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని జిల్లా వైస్ గవర్నర్ లయన్ డాక్టర్ జి. మహేంద్రకుమార్‌రడ్డి అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం పురస్కరించుకుని లయన్స్ జిల్లా 320 ఏ ప్రతి సంవత్సరం నిర్వహించే ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో భాగంగా శనివారం నగరంలో ఓపంక్షన్ హాల్లో లయన్ గుర్రం పాండయ్య అధ్యక్షతన, జిల్లా గవర్నర్ డాక్టర్ డి.కోటేశ్వర్ రావు, కసిరెడ్డి వెంకట్‌రెడ్డి విశిష్ట అతిథుల చేతుల మీదుగా 180 మంది ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. ఈసందర్భంగా కందుకూరు మండల ఉపాధ్యాయులు తెలుగు భాషోపాధ్యాయుడు కె.గోవర్ధన్, ఎస్‌జీటీ సల్మానుద్దీన్‌లను సన్మానించారు. ఈసందర్భంగా జిల్లా మొదటి వైస్ గవర్నర్ మహేంద్రకుమార్‌రెడ్డి మాట్లాడుతూ... మారుతున్న సాంకేతికతను అనుసరించి సిలబస్ మార్పులు రావాలని, గ్రామీణ ప్రాంతాలలో విద్యను అభ్యసించే విద్యార్థులు ఇంగ్లీష్ భాషపై పట్టు సాధించాలన్నారు. జాబ్ మార్కెట్‌లోకి రావాలంటే కమ్యూనికేషన్, నైపుణ్యాలు పెంపొందించుకోవాలని, అలా చేయాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. ఆచార్య కసిరెడ్డి మాట్లాడుతూ..ఉపాధ్యాయ వృత్తి, పాశస్త్రాన్ని తెలుగు ఉదాహరణలతో వివరించారు. ముఖ్య అతిథి కోటేశ్వరరావు మాట్లాడుతూ.. పాఠశాల అవసరాలకు తమ లయన్స్ సంస్థ ఎంతో ప్రాధాన్యతను ఇస్తుందని, విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చి దిద్దుతున్న ఉపాధ్యాయులకు వందనాలు తెలిపారు. కార్యక్రమంలో రెండవ ఎస్‌విడి జి.సురేష్ జగ్నాని, శరత్‌చంద్ర బాబు, యాదయ్య గౌడ్, కందుకూరు క్లబ్ అధ్యక్షుడు సురసాని విఠల్‌రెడ్డి, కార్యదర్శి తీగల జగదీశ్వర్‌రెడ్డి, కోశాధికారి కంచకూరి వేంకటేశ్వర్లు గుప్త, పీఆర్‌టీయు బాధ్యులు బుచ్చయ్య గుప్త, ఉపాధ్యాయులు,లయన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సిద్ది వినాయక అసోసియేసన్ ఆద్వర్యంలో అన్నదానం...



మణికొండ, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 14): మణికొండ మున్సిపల్‌లోని సిద్ధి వినాయక అసోసియేషన్ ఆద్వర్యంలో పుప్పాలగూడా సాయిరామ్ కాలనీలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద శనివారం ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బుద్దొలు కిషోర్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు వందలాదిగా పాల్గొని ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రసిడెంట్ కన్నయ్య, సెక్రటరీ హనుమంతరావు, జాయింట్ సెక్రటరీ రాజు, ట్రజరర్ నరేందర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు

### మహాలక్ష్మి పథకాన్ని లబ్ధిదారులకు అందజేసిన కౌన్సిలర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 14):రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషితోనే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని జల్ పల్లి మున్సిపాలిటీ 18 వ వార్డు కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఆరు గ్యారెంటీలలో భాగంగా మహాలక్ష్మి పథకం కింద 500 కే గ్యాస్ సిలిండర్ ను రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తుందన్నారు.జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో 18వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీనారాయణ పౌర సరఫరాల దుకాణంలో మహాలక్ష్మి పథకాన్ని లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఆరు గ్యారెంటీలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మహాలక్ష్మి పథకం కింద రేషన్ కార్డు ఉండి ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు 500 కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి పథకం అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి కాంగ్రెస్ కోఆర్డినేటర్ నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రకుంట చెరువు సుందరీకరణకు చొరవ తీసుకోవాలని

### ఎమ్మెల్యేను కోరిన డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 14) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని హైదర్‌షాకోట్ ఎర్రకుంట కట్ట సుందరీకరణకు చర్యలు తీసుకోవాలని కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డిరాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను కోరారు. ఈ మేరకు శనివారం ఆయన కాలనీవాసులతో కలిసి ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.. కట్ట సుందరీకరణ పనులను చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ మేరకు కట్టపై ఉన్న డబ్బాలు, షెటర్లు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. శాంతినగర్ కాలనీ ఫేస్ 1, ఫేస్ 2, ఫేస్ 3, ఫేస్ 4, లక్ష్మీనగర్ కాలనీ, యాదయ్యనగర్ కాలనీల అధ్యక్షులు, కాలనీవాసులతో ఎమ్మెల్యేను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీల వాసులు, 16 వ వార్డు ఇంచార్జ్ టింకురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఖత్వా వాగుకు మరమత్తులు ప్రారంభం



ఆమనగల్లు, మేజర్‌న్యూస్( సెప్టెంబర్ 14): ఆమనగల్లు మండలం మేడిగడ్డ, శంకర్ కొండ తండల మధ్య ప్రధాన రహదారిపై ఉన్న ఖత్వా వాగు రోడ్డు తాత్కాలిక మరమత్తు పనులను శనివారం ప్రారంభించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరద ప్రభావంతో రోడ్డు కొట్టుకుపోయి ప్రజలు,వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇట్టి విషయాన్ని తండా వాసులు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్ళగా ఎమ్మెల్యే వెంటనే స్పందించి తాత్కాలిక మరమత్తులు చేపటాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. కసిరెడ్డి ఆదేశాల మేరకు మరమత్తులు పనులు ప్రారంభించిన కాంట్రాక్టర్ త్వరలో బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభిస్తామని తెలపారు.

## బాలగంగాధర్ తిలక్, సర్దార్ వల్లభాయ్ పటేల్ లనీ స్పూర్తిగా తీసుకోవాలి : శ్రీరాములు అందెల



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 14):హిందూ ఉత్సవ్ సమితి వారీ గణపయ్యను దర్శించుకున్న శ్రీరాములు అందెల.మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పదో డివిజన్ లోని హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినటువంటి బొజ్జ గణపయ్యను రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ... ప్రతి ఒక్క హిందువు బాలగంగాధర్ తిలక్ మరియు సర్దార్ వల్లభాయ్ పటేల్ గారిని స్పూర్తిగా తీసుకోవాలని వారు ధర్మం కోసం మరియు దేశం కోసం ఎంతో చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ కార్పొరేటర్ ధ్యాసాని తిరుపతిరెడ్డి, సీనియర్ అడ్వకేట్ అశోక్, బీజేవైఎం నాయకులు రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ గుప్త, కేశవరెడ్డి, కృష్ణారెడ్డి, ప్రశాంత్ రెడ్డి, సతీష్ గౌడ్, బిజెపి, బీజేవైఎం నాయకులు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

### పిల్లలు ఇష్టపడేలా చదువులో బోధన జరగాలి : లార్డ్స్ చైర్మన్ సిద్దాల బీరప్ప



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 14): పాఠశాలలలో పిల్లలు ఇష్టపడేలా బోధన జరగాలని లార్డ్స్ పాఠశాల చైర్మన్ సిద్దాల బీరప్ప అన్నారు. శనివారం లార్డ్స్ పాఠశాలలో వెజిటేబుల్స్ రికగ్నైజేషన్ ఐడెంటిఫికేషన్ సెలబ్రేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధినేత సిద్దాల బీరప్ప మాట్లాడుతూ... విద్య అనేది పిల్లలు ఇష్టంగా అభ్యసించాలని హితో పలికారు. ఆటపాటలతో పిల్లలు ఇష్టపడేలా చదువు బోధన జరగాలని అన్నారు. ఎలాంటి కార్యక్రమం ద్వారా పిల్లలు విజిటేబుల్స్ని గుర్తుపట్టడం నేర్చుకున్నారు. చిన్నారులు పెట్టిన రైతు బజార్ ఎంతో ఆకట్టుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బైర్లా శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్ శ్రీలత, ప్రిన్సిపల్ ఎమ్ ఎల్ మరియన్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి...

- ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 14)ః కింది స్థాయి ఉద్యోగులందరి కళలను నెరవేర్చడానికి తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ సిద్ధంగా ఉందని ఆ కమిటీ చైర్మన్ వి. లచ్చిరెడ్డి అన్నారు.మేడ్చల్ మల్కాజి గిరి జిల్లా శనివారంతూముకుంటమున్సిపాలిటీలోని మొగుళ్ళ వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్ లో రెవెన్యూ శాఖఉద్యోగులు, టెక్నికల్ మేనేజర్లు, టైపిస్ట్కంప్యూటర్ ఆపరేటర్లు వారిఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులజాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ గానూతనంగా ఎన్నికైన లచ్చిరెడ్డిఅభినందన సభను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... కిందిస్థాయి ఉద్యోగుల సమస్యలుపరిష్కరించడానికి తన వంతు కృషిచేస్తానని చెప్పారు. నిరంతరం ప్రభుత్వకార్యాలయాలలో ప్రభుత్వంఅమలు పరుస్తున్నపథకాలకుసంబంధించిన సమస్యలను పరిష్కరిస్తూఅధికారులకు వెన్నుదన్నుగా నిలుస్తున్నకంప్యూటర్ ఆపరేటర్లు టైపిస్టుల కృషిఅమోఘం అని చెప్పారు.వీరందరికీ సకాలంలో వేతనా లురాకతీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నా దృష్టికి వచ్చింది. హౌసింగ్ సొసైటీని ఏర్పాటు చేసినతర్వాతఉద్యోగులందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇచ్చే ఆలోచన జేఏసీకి ఉందని, రాబోయే ఫోర్త్ సిటీలో రెవెన్యూ ఉద్యోగులకు, కంప్యూటర్ ఆపరేటర్లకు,టైపిస్టులకు కచ్చితంగా హెల్త్ఎడ్యుకేషన్, ఇండ్లు ఇప్పించడానికి జెఏసి చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నానని అన్నారు. మీరందరూ వ్యక్తులు కాదు అని శక్తులు అని కొనియాడా రు. ప్రభుత్వ సంస్థలకు, ఇండస్ట్రియలకు ఇచ్చే రాయితీల ప్రకారమే మాఉద్యోగు లందరికీ ప్రభుత్వం భూములుఇప్పించాలని, కార్పొరేషన్ ఏర్పాటు చేసుకొని ఈఎంఐ లు కట్టి ఇండ్లు కట్టుకునేందుకు ప్రభుత్వం సహకరించాలని కోరారు. త్వరలోనేవెల్ఫే ర్ ఫండ్ ఏర్పాటు చేసి అందర్నీఆదుకోవాలని జేఏసీ భావిస్తుందని ఏ ఉద్యోగి కష్టం వచ్చినా మా జేఏసీ అండగా ఉంటుందని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి సేవ చేస్తూ వారికి దగ్గర కావాలని సూచించారు. ప్రభుత్వం నుంచి వచ్చిన సమాచారాన్ని క్షణాల్లో అధికారులకుచేర వేసే, ప్రభుత్వ పనుల్లో భాగస్వామ్యం వహిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్లు, టైపిస్టు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలి

- పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



స్వచ్ఛత హి సేవా పోస్టర్ విడుదలలో చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, తదితరులు.

ఘట్కేసర్ రూరల్, మేజర్న్యూస్(సెప్టెంబర్ 14) : స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ కార్యలయం ఆవరణలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమాల గోడపత్రికను చైర్మన్ కొండల్ రెడ్డి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహించు స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ 15 రోజుల పాటు స్వచ్ఛత ప్లేడ్జ్, డోర్ టూ డోర్ అవగాహణ, గ్రామ సభలు, మానవ హారం, సెల్ఫి పాయింట్, విద్యార్థులకు స్వచ్ఛ భారత్ పై పోటీలు, స్వచ్ఛత రన్, చెత్త ప్రదేశాలు గుర్తించి శుభ్రం చేయడం తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని గుర్తు చేశారు. మహిళా సంఘాలు, యువజన సంఘాలు, ప్రతి ఒక్కరూ భాగస్వాములై కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కమిషనర్ వీరా రెడ్డి, కౌన్సిలర్లు సింగిరెడ్డి సాయిరెడ్డి, సుర్వి రవీందర్ గౌడ్, మేనేజర్ అంజన్ కుమార్ రెడ్డి, శానిటరీ ఇన్స్ఫెక్టర్ వాణి, నాయకులు సామల బుచ్చిరెడ్డి, ఆకిటి బాల్రెడ్డి, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోశాల సంరక్షణకు విరాళం అందజేత

- గోమాతలకు షెడ్డు నిర్మాణానికి భూమి పూజ



భూమి పూజ చేస్తున్న దృశ్యం

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 14)ః కుల్కచర్ల మండల పరిధిలోని ఘణపూర్ గ్రామ శివారులో ఉన్న శివాలయం వద్ద ఉన్న శ్రీ రామలింగేశ్వర గోశాలకు షెడ్డు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు.శ్రీ రామలింగేశ్వర గోశాలలో మూగజీవాలైన గోమాతలు ఎండలో ఎండుతూ వర్షంలో తడుస్తున్నాయని 3లక్షలతో వాటికి రేకుల షెడ్డు నిర్మాణంలో భాగంగా తమవంతుగా ఎన్ఆర్ఐ బుయ్యని రాఘవేందర్ రెడ్డి 62 వేలతో,మేధసాని కిరణ్ 20వేలతో రేకులను, పైపులు ఇప్పించి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా గోశాల నిర్వాహకులు ఘణపురం వెంకటయ్య గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. దాతలు ముందుకు వచ్చి గోమాతలకు,గోశాల అభివృద్ధికి సహకరించా లని కోరారు. ఈ కార్యక్రమంలో పరిగి పట్టణ బిజెపి నాయకులు వార్ల ఆంజనేయు లు, వడ్ల బసప్ప చారి,బిజ్జారం రామచంద్రయ్య,కొండ నర్సింహులు, మిద్దె వెంక టయ్య, వేణు గోపాల్ గౌడ్, రాఘవేందర్ గౌడ్,బిజ్జారం రాములు,చీపిరి శ్రీనివాస్, చాకలి నర్సింహులు,చెన్యా నాయక్, కిషోర్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## పార్థివదేహానికి నివాళులు అర్పించిన నేతలు

- మాజీ ఎంపీపీ పురుషోత్తం రావు,మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్



యాలాల్, మేజర్న్యూస్ (సెప్టెంబర్ 14)ః మండలం పరిధిలోని జుంటుపల్లి గ్రామనికి చెందిన సీనియర్ నాయకులు మ్యాదరి ఆశనప్ప అనారోగ్య కారణాలతో మృతి చెందిన విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెల్లి పార్థివదేహానికి యాలాల మాజీ ఎంపీపీ కరణం పురుషోత్తం రావు,మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్ తదితరులతో నివాళులు అర్పించారు వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జుంటుపల్లి మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి డాక్టర్ రవీందర్ రావు,హన్మంత్ రావు, అక్కంపల్లి ర్యాలపేట రాములు, బాలకృష్ణ గౌడ్, బస్వరాజ్ గౌడ్,ముకుంద్ గౌడ్, విజయ్ కుమార్,పీర్ అహ్మద్, శేఖర్ గౌడ్, మంతట్టి బసప్ప గొల్ల రామచందర్,శాంతు కుమార్ పాల్గొన్నారు.



## గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి – ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



ప్రత్యేక పూజలలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి.

ఘట్కేసర్ రూరల్, మేజర్న్యూస్(సెప్టెంబర్ 14) : గణనాధుని ఆశీస్సులు ప్రజలందిరిపై ఎల్లవెళలా ఉండాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ సూర్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో శనివారం మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డితో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వినాయకున్ని వేడుకున్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వివిధ రంగాలలో సూర్య యూత్ అసోసియేషన్ అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. దైవ భక్తితో పాటు యువజన సంఘాలు సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మర్యాదలతో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కౌన్సిలర్ చింతల రాజశేఖర్, నాయకులు నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, యంజాల భాస్కర్ గౌడ్, బోయపల్లి సత్తిరెడ్డి, కె.ఎం.రెడ్డి, జితేందర్ నాయక్, పావులూరి లోకేష్, బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, నల్లవెల్లి మురళి ముదిరాజ్, శ్రీధర్ గౌడ్, సంతోష్ నాయక్, తిలక్ నాయక్, లక్ష్మణ్ యాదవ్, భవాని శంకర్, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన వ్యక్తి గుట్టలో శవమై తేలాడు



కుల్కచర్ల ,తుపాకుల తండా సమీప గుట్టలో లభించిన గోబిర్యా నాయక్ శవం

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 14)ః కుల్కచర్ల మండల పరిధిలోని తుపాకుల తండాలో 15 రోజుల క్రితం అదృశ్యమైన వృద్ధుడు గొబ్రియా నాయక్ (71) శవం సమీప గుట్టలో బయట పడింది. గోబిర్యా నాయక్ గత నెల 29వ తేదీన ఇంట్టి నుండి వెళ్ళిపోయి తిరిగి రాలేదు. కోడలు మారు ఫిర్యాదు మేరకు వృద్ధుడి అదృశ్యంపై కేసు నమోదు చేశారు. శనివారం గుట్టలోకి పశువులు తీసుకెళ్లిన కాపరులకు శవం కనిపించింది. శవం పూర్తిగా కుళ్ళి పోయిఉంది. అక్కడ ఉన్న బట్టల ఆధారంగా గోబిర్యా నాయక్ దిగా గుర్తించారు. పోలీసులు అక్కడకు చేరుకుని శవాన్ని పోస్ట్ మార్టంకు పంపించి దర్యాప్తు చేస్తున్నారు. గోబిర్యా నాయక్ మృతిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అన్వేష్ రెడ్డి తెలిపారు.

## తాండూరులో వాహనాల తనిఖీలు చేసిన టౌన్ పోలీస్‌లు

- స్పెషల్ డ్రైవ్‌లో పట్టుబడిన బైక్స్
- జరిమానాలు విధించిన సీఐ సంతోష్ కుమార్



తాండూరులో బైక్స్ తనిఖీ చేస్తున్న దృశ్యం

తాండూరు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 14)ః తాండూరు పట్టణంలో శనివారం నాడు టౌన్ పోలీస్ లు వాహనాల తనిఖీలు (స్పెషల్ డ్రై వ్ )నిర్వహించారు వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు టౌన్ సీఐ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలోలు పోలీస్‌లు ముమ్మర తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో నెంబర్ ప్లేట్స్ లేని వాహనాలు దొరికాయి నెంబర్ ప్లేట్ లేని పదహేరు బైక్ లను పట్టుకొని ప్లేట్స్ వెహించి, కేసులు నామోదు చేసినట్లు టౌన్ సీఐ సంతోష్ కుమార్ పేర్కొన్నారు. అడ్డదిద్ధంగా వాహనాలు నడుపడం, రిజిస్ట్రేషన్స్ లేకుండా, నెంబర్ ప్లేట్స్ లేకుండా వాహనాలను నడుపడం చట్ట రీత్యా విరుద్ధం అని సీఐ పేర్కొన్నారు. నిబంధనలను ఎవరైనా విస్మరిస్తే చర్యలు తప్పావు అని ఆయన హెచ్చరించారు.

# మూడు చింతలపల్లిలో బిజెపి సభ్యత్వ నమోదుకు విశేష స్పందన

**• ఎంపీ ఈటల రాజేందర్**



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి ఈటెల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 14): బిజెపి చేపట్టిన పార్టీ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన లభిస్తుందని మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు.జిల్లాలోని మేడ్చల్ నియోజకవర్గం మూడు చింతలపల్లి మండల కేంద్రంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ...ఈనెల 2వ, తేదీ నుంచి దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది అన్నారు. మన దగ్గర వరదల కారణంగా కొంత ఆలస్యంగా ప్రారంభమైందని, ఇప్పటికి నాలుగు లక్షల మంది సభ్యత్వం తీసుకున్నారని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో 77 లక్షల ఓట్లు సాధించి నువ్వా నేనా అన్నట్టు ఈ ప్రభుత్వానికి సవాల్ విసిరామని, సభ్యత్వం చేసుకుని నరేంద్ర మోడీ గకి మరింత శక్తి ఇవ్వాలని కోరారు . కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటలను నిలబెట్టుకోలేకపోయిందని విమర్శించారు . రైతు రుణమాఫీ పూర్తికాలేదు, రైతుబంధు ఇవ్వడం లేదు.ఐదు వందల రూపాయల బోనస్ అన్నారు ఇవ్వలేదు.కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని ఇవ్వలేదని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో బిజెపి రూరల్ జిల్లా అధ్యక్షులు పటోళ్ల విక్రం రెడ్డి, బిజెపి మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ ఎంపిపి సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుద్ధి శ్రీనివాస్, నియోజకవర్గం కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లంపేట్ జగన్ గౌడ్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు సుధాకర్ నాయక్, శామీర్ పేట్ మాజీ ఎంపీపీ చంద్ర శేఖర్ యాదవ్, బిజెపి మండల అధ్యక్షులు శ్రీనివాస్, జి ఎస్ నరేందర్ గౌడ్, నాగరాజు, మహిళా మోర్చా అధ్యక్షులు విజయ లక్ష్మి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# రోడ్ల సమస్యకు పరిష్కారం చూపిన శేఖర్ ముదిరాజ్

**• నాయకుడంటే ఇలాంటి ఉండాలని ప్రశంసించిన స్థానికులు**

**• శేఖర్ ముదిరాజ్‌ను అభినందించిన కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి**



కాలనీలో పర్యటిస్తున్న కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి

గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 14) : వర్షాల కారణంగా బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ ధాత్రి కాలనీలో రోడ్లన్నీ దెబ్బ తినడంతో కిస్మత్‌పూర్ మాజీ ఉప సర్పంచ్, బీజేపీ నాయకుడు శేఖర్ ముదిరాజ్ తన వంతుగా సమస్య పరిష్కారానికి పూనుకున్నారు. అందులో భాగంగా తన సొంత నిధులతో రోడ్లకు మరమ్మతులు చేయించారు. ఈ మేరకు శనివారం రాజేంద్రనగర్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి ధాత్రి కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్‌రెడ్డి రోడ్లకు మరమ్మతులు చేయించిన శేఖర్ ముదిరాజ్‌ను అభినందించారు. అనంతరం తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ధాత్రి కాలనీలో రోడ్లు అధ్వాన్నంగా మారాయన్నారు. అడుగు తీసి అడుగు వేయలేని దుస్థితి స్థానికంగా నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో చాలా మంది నాయకులు కాలనీలో పర్యటించి పరిష్కరిస్తామని చెప్పి కాలయాపన చేసినట్లు గుర్తు చేశారు. కానీ శేఖర్ ముదిరాజ్ తన సొం నిధులతో రోడ్లకు మరమ్మతులు చేయించడం అభినందనీయమని అన్నారు. ఇలాంటి నాయకుడుని కలిగి ఉండటం అదృష్టమని ఆయన వ్యాఖ్యానించారు. అనంతరం శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. గత కొన్ని సంవ త్సరాలుగా ధాత్రి కాలనీలో రోడ్ల సమస్యల తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఈ విషయం స్థానిక ప్రజా ప్రతినిధులకు వివరించినా పట్టించుకున్న పాపన పోలేదన్నారు. దీంతో తానే ఒక అడుగు ముందుకు వేసి సమస్య పరిష్కారానికి పూనుకున్నట్లు వివరించారు. రూ.లక్ష నిధులతో రోడ్లకు మరమ్మతులు చేయించానన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు శేఖర్ ముదిరాజ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, ధాత్రి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రైతు సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ విధానాలను తిప్పి కొట్టాలి

**• సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాల మల్లేష్ వెల్లడి**



బాలమల్లేష్‌ను సన్మానం చేస్తున్న దృశ్యం

తాండూరు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 14): తెలంగాణ రైతు సా యుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ విధానాలను తిప్పి కొట్టాలి అని సిపిఐ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్. బాల మల్లేష్ పేర్కొన్నారు. తెలంగాణ సా యుద పోరాటం ద్వారా తెలంగాణ ప్రాంతం ప్రజలకు, స్వేచ్ఛ స్వాత్రంత్ర ఫలాలు అందించిన పోరాటాన్ని బీజేపీ అవమానం పరుస్తుంది అని ఆయన అన్నారు. తాండూరు పట్టణంలో శనివారం నాడు సిపిఐ పార్టీ వికారాబాద్ జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతితిగా హాజరైనారు. ఈ సందర్భంగా బాల మల్లేష్ మాట్లాడుతూ... భూమి కోసం భూక్తి కోసం పిడితా ప్రజల విముక్తి కోసం కొనసాగించిన పోరాటాన్ని ఈ రోజు చరిత్రను తప్పు దోవ పట్టిస్తూ బీజేపీ విమోచన దినమని ఇది ముస్లిం రాజు హిందూ ప్రజలకు మధ్య జరిగిన పోరాటంగా చిత్రికారిస్తూ కపట నాటకం ఆడుతున్నారని అన్నారు. ఆ పోరాటానికి పిలుపునిచ్చిన మగ్గం మొహిద్దీన్, రవి నారాయణ రెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, లు మా పార్టీ నేతలు అని బీజేపీ గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. ఆ పోరాటం మా పార్టీ నాయకులు, కార్యకర్త ల రక్త తర్పణంతో, వేల మంది ప్రాణ త్యాగాలతో తెలంగాణ రాచరిక, పాలన నుండి విముక్తి చేశారు అని దీన్ని వక్రీకరిస్తే సాహించేది లేదు అనిఆయన పేర్కొన్నారు. జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిత్ మాట్లాడుతూ పాఠ్య పుస్తకాల్లో కూడా తెలంగాణ సా యుద పోరాటాన్ని పొందు పరచి తద్వారా ఈ ప్రాంతం మన నేటి విద్యార్థులు బావి తర పౌరులకు ఒక స్ఫూర్తిని నిజాయతిని దైరన్ని నింపుతాయి అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట సహాయ కార్యదర్శి గా ఎన్నికైన తర్వాత మొదటి సరిగా తాండూర్ కు బాల మల్లేష్ రావడంతో విజయ లక్ష్మి పండిత్ ఘుంగంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అన్నదాన కార్యక్రమం...

మణికొండ, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 14): వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మనికొండ మున్సిపలోని మణికొండ క్వార్టర్స్‌లో దివ్యజ్యోతి ఆద్వర్యంలో అన్నధాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి. అంజన్‌కుమార్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు సి.బీరప్ప, కౌన్సిలర్ శైలజ, వందన, శ్వేత, మీనా, కావ్య, కో అప్షన్ సభ్యులు సిద్ధప్ప, లక్ష్మి, నాయకులు ఎమ్.రాఘవరెడ్డి, శివ, రాజేశ్, రవికాంత్‌రెడ్డి, కేశవచారి, ఆనంద్‌రావు, డిజెవైఎ అధ్యక్షులు నరేష్, కార్యదరిశ బి. నరేందర్, చైర్మన్ వెంకట్‌రెడ్డి, జ్ఞానేశ్వర్, భాస్కర్‌రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# సబితా ఇంద్రారెడ్డి కృషితో ముంపు ప్రాంతానికి శాశ్వత పరిష్కారం

**• నబిల్ కాలనీలో పర్యటించిన బిఆర్ఎస్ నాయకులు**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 14):మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కృషితో జల్ పల్లి మున్సిపాలిటీ పరిధి నబిల్ కాలనీ ముంపు ప్రాంతానికి శాశ్వత పరిష్కారం లభించిందని జల్ పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కైసర్ బామ్, వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమీద్ అన్నారు.ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు జల్ పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ నాయకులతో కలిసి శనివారం వారు నబిల్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సహకారంతో జల్ పల్లి మున్సిపాలిటీ ముంపు ప్రాంతమైన నబిల్ కాలనీలో చేపట్టిన ఎస్ ఎన్ డిపి నాలా పనులు దాదాపుగా పూర్తికావస్తున్నయన్నారు.

ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నబిల్ కాలనీలో ఎస్ ఎన్ డి పి నాలా రెండవ దశ పనులకు 6కోట్ల 50 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించారన్నారు. కానీ కొన్ని కారణాలతో పనులు ప్రారంభం కాలేదన్నారు. ఈ విషయంపై నబిల్ కాలనీవాసులు సబితా ఇంద్రారెడ్డికి తెలుపగా, ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి,1కోటి 66 లక్షల రూపాయల నిధులను విడుదల చేయించారు. దీంతో శనివారం నాలా పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. గత మూడు సంవత్సరాలుగా ముంపుకు గురవుతున్న నబిల్ కాలనీ పరిసర ప్రాంతాలకు ఎస్ ఎన్ డి పి నాలా పనులు పూర్తి కావడంతో శాశ్వత పరిష్కారం లభించనుందని హర్షం వ్యక్తం చేస్తూ,మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సయ్యద్ బదర్, మేరాజ్ ఖాన్, సయ్యద్ ఆరిఫ్ అలీ, సలీం,జావేద్, అలీ మన్సూరి, అహ్మద్ అలీ బామ్, మగ్దూం ఆజిమ్ ఖాన్, ఫైసల్ ఖాన్, గఫూర్, హైమద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# కౌశిక్‌రెడ్డిపై దాడికి పాల్పడటం సమంజసం కాదు

## మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి



విలేకరులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 14): హైదరాబాద్‌లో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇంటిపై మరో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అనుచరులు దాడికి పాల్పడం సమంజసం కాదని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. కొడంగల్ పట్టణంలోని మార్కెట్ యార్డులో వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుడికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ రెండో వార్డు కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌లో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై దాడికి పాల్పడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎమ్మెల్యేపై దాడి నేపథ్యంలో పోలీసులు బీఆర్ఎస్ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం సమంజసం కాదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను పక్కదోవ పట్టించేందుకు రాష్ట్రంలో హైడ్రా పేరుతో కూల్చివేతలను తెరపైకి తీసుకొచ్చిందని ఆరోపించారు. ఆరు గ్యారంటీలను పూర్తి స్థాయిలో అమలు చేసేంత వరకు పోరాటం కొనసాగిస్తామ న్నారు. మహేశ్వరం, ఇబ్రహింపట్నంలో ఫార్మాసిటి కోసం భూములు సేకరించి అక్కడ కాకుండా కొడంగల్ ప్రాంతంలో ఏర్పాటు చేస్తామనడం ఏంటనీ ప్రశ్నించారు. ప్రభుత్వం ఫార్మాసిటిని ఏర్పాటు చేస్తే ఊరుకునేది లేదన్నారు. సమావేశంలో మాజీ జడ్పీటీసీ కోట్ల మహిపాల్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, నందారం పవన్, డాక్టర్ నవాజ్, సురేశ్‌రాజ్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.



## బీజేఎంసీ సచిన్ రెసిడెన్సీ బొజ్జ గణపయ్య సన్నిధిలో అన్నదానం



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 14) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని హిమగిరినగర్ కాలనీలోని సచిన్‌రెసిడెన్సీలో ఏర్పాటు చేసిన గణపయ్య దగ్గర అన్నదాన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంతో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాధునికి ప్రత్యేకే పూజలు చేశారు.

## మంచిరేవుల ఇటికిని చెరువులో చేపపిల్లలను వదిలిపెట్టిన మత్స్య సహకార సంఘం సభ్యులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 14) : మంచిరేవుల ఇటికిని చెరువు నిండటంతో మత్స్య సహకార సంఘం అధ్యక్షులు బండమీ ప్రవీణ్ ముదిరాజ్, శ్రీకాంత్ ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో చేప పిల్లలు వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మత్స్యకారుల కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంతో మత్స్యకారులు లాభపడాలనే ఉద్దేశ్యంతో చేపట్టామని వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శంకరయ్య ముదిరాజ్, డైరెక్టర్ భిక్షపతి ముదిరాజ్, కిరణ్ ముదిరాజ్, వీరేష్ ముదిరాజ్, కిట్టు ముదిరాజ్, విక్రమ్ ముదిరాజ్, బాబా, సాయి తదితరులు పాల్గొన్నారు.

## కాటికాపురుల డిమాండ్‌లను ప్రభుత్వం నెరవేర్చాలి

### ★రాష్ట్ర కమిటీ సభ్యులు బ్యాగరి సత్తయ్య




కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 14): కాటికాపురుల డిమాండ్‌లను ప్రభుత్వం నెరవేర్చాలని ఆ సంఘం రాష్ట కమిటీ సభ్యుడు బ్యాగరి సత్తయ్య, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బేగరి మల్లేష్‌లు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర కాటికాపురుల స్మశాన వాటికల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం 23 వ ఆవిర్భావ దినోత్సవాన్ని కందుకూరు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి కాటికాపరికి 10 లక్షల ఇన్స్‌రెన్సూ, 25 వేల భృతి, కాటికాపరి చనిపోతే స్థానిక తహాసీల్దార్ ద్వారా ఇరువై ఐదు వేల రూపాయలు ఇవ్వాలని, నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. అన్ని వృత్తులను ఆదరించినట్లుగానే కారికాపరి వృత్తులపై ఆధారపడిన వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బ్యాగరి కుమార్, మండల కమిటీ సభ్యులు బ్యాగరి నర్సింహ, మహేష్, చెన్నయ్య, ప్రశాంత్, దానయ్య, ఆర్.అంజయ్య, తిరుమగల్ల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూర్‌లో అన్నప్రసాద కార్యక్రమం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 14): గణేష్ నవరాత్రుల పురస్కరించుకుని అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. కందుకూరు మండలం కొత్తూర్ వినాయక సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద నత్తి శ్రీశైలం యాదవ్ గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్న ప్రసాద వితరణ చేసారు. కార్యక్రమంలోభక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో నిర్వహకులు శ్రీహరి, యాదగిరి, అర్జున్, శ్రీకాంత్, మహేష్, మల్లేష్,వంశీ, సుమన్,శివకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వీరాంజనేయ భక్త సమాజం మహా గణనాథుని దగ్గర కూచిపూడి నాట్యాలు



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 14):శ్రీ వీరాంజనేయ భక్త సమాజం కూచిపూడి నాట్యాలు అంగారంగ వైభవంగా జరిగాయి.మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బడంగ్పేట్ గ్రామంలో శ్రీ వీరాంజనేయ భక్త సమాజం ఆధ్వర్యంలో మహా గణనాథుని వద్ద ప్రత్యేక కూచిపూడి నాట్యాలతో ప్రజలను ఆకట్టుకున్నాయని. వినాయక ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయని బడంగ్ పేట వీరాంజనేయ భక్త సమాజ అధ్యక్షులు సామా బాబుల్ రెడ్డి తెలిపారు. గత ఆరు రోజుల నుంచి జరుగుతున్న వినాయక ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ కు చెందిన వివిధ పాఠశాలల విద్యార్థులు భరతనాట్యం కూచిపూడి నాట్యాలతో అలరించారు.ఈ కార్యక్రమంలో అనేకమంది భక్తులు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు అయ్యారు.

## గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేఎంసీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 14) : గణనాధుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి అన్నారు. శనివారం డిప్యూటీ మేయర్ కార్పోరేషన్‌లో ప్రతిష్టించిన పలు గణనాధుల మండపాలకు వెళ్లి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గణపతి నవరాత్రులు ముగుస్తున్న సమయంలో మండప నిర్వాహకులు నిమజ్జనాలకు తగు జాగ్రత్తలు తీసుకొని చేపట్టాలని సూచించారు. నిమజ్జనాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

## బీజేఎంసీలో గణనాధునికిప్రత్యేక పూజలు చేసిన కార్పొరేటర్ పద్మావతి పాపయ్యయాదవ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 14) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని ఏడవ డివిజన్‌లో ప్రజలు గణనాధుని నిమజ్జన వేడుకలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని పద్మశ్రీహిల్స్‌లో గణనాధున్ని కార్పొరేటర్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రజలకు గణనాధుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండేలా చూడాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో కార్పొరేటర్ పాల్గొని అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 14) : విద్యానగర్‌లో నెలకొల్పిన వినాయక మండపంలో నిర్వాహకులు

## గణనాధుని పూజలో పాల్గొన్న సీఐ గురువారెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 14):గణేష్ నవరాత్రుల సందర్భంగా శుక్రవారం పహాడీ షరీఫ్ ఇన్స్పెక్టర్ గురువారెడ్డి జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ 19వ వార్డు కౌన్సిలర్ పల్లపు శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం యువ మిత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ. వినాయక మండపాలలో అన్నదానం చేస్తే ఎంతో పుణ్యం కలు గుతుందన్నారు. వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరు కున్నారు. ఈ పూజా కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాస్, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నారాయణ స్కూల్‌లో అన్నదాన కార్యక్రమం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 14):వినాయక నవరాత్రులను పురస్కరించుకొని నారాయణ స్కూల్ ఆవరణలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నారాయణ స్కూల్ లో ప్రతిష్టించిన గణనాధునికి శుక్రవారం ఉదయం పూజలు నిర్వహించి, మధ్యాహ్నం విద్యార్థులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ జిఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం రవీంద్రబాబు పాల్గొని నారాయణ స్కూల్ లో చదువుతున్న విద్యార్థులకు మన సంస్కృతి సంప్రదాయా విలువలను తెలియజేస్తూ, వినాయక నవరాత్రులు జరుపుకోవడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రవికుమార్,వైస్ ప్రిన్సిపల్ స్నేహ, హరిత, ఆర్ అండ్ శివరంజని, మహేశ్వరి,మీనా, కోఆర్డినేటర్స్ మనోహర్,వాణి, స్వప్న,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## గణపయ్య పూజలో పాల్గొన్న యూసుఫ్ ఖాద్రి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 14):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో పలు గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు యూసుఫ్ ఖాద్రి. శ్రీరామ కాలనీలో శ్రీరామ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాధుని రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మస్నా రవికుమార్ తో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆయా మండపాల కమిటీ సభ్యులు యూసఫ్ ఖాద్రిని శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదం అందజేశారు.

## బాలాపూర్ గణనాధుని పూజలో పాల్గొన్న వై అమరేందర్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 14):ప్రసిద్ధిగాంచిన బాలాపూర్ మహాగణపతిని కంటెస్టెడ్ ఎమ్మెల్యే,పిసిసి కార్యదర్శి యేలిమేటి అమరేందర్ రెడ్డి, కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా బాలాపూర్ గణేష్ కమిటీ సభ్యులు అమరేందర్ రెడ్డిని శాలువాతో సన్మానించి, స్వామివారి లడ్డును ప్రసాదించారు. ఈ సందర్భంగా అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ. బాలాపూర్ గణనాధుని ఆశీస్సులతో ప్రజలందరూ ఎల్లవేళలా సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నారు.